**భారతదేశం మరియు చైనా యొక్క ప్రత్యేక ప్రతినిధుల 23వ సమావేశం**

డిసెంబర్ 18, 2024

భారతదేశ జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్ మరియు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (CPC) సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మరియు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వాంగ్ యీ ల నేతృత్వంలో భారతదేశం మరియు చైనా ప్రత్యేక ప్రతినిధుల (SRల) 23వ సమావేశం 18 డిసెంబర్ 2024 న బీజింగ్‌లో నిర్వహించబడింది.

2. సరిహద్దు ప్రాంతంలో శాంతియుత పరిస్థితుల నిర్వహణను సమీక్షించేందుకు మరియు సరిహద్దు సమస్యకు ఒక న్యాయమైన, సహేతుకమైన మరియు పరస్పర అంగీకారయోగ్యం అయిన పరిష్కారం కోసం ఒక ముందస్తు తేదీలో సమావేశం నిర్వహించాలి అని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు షి జిన్‌పింగ్ మధ్య కజన్‌లో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి SRలు సమావేశం అయ్యారు.

3. సరిహద్దు సమస్య పరిష్కారానికి ఒక న్యాయమైన, సహేతుకమైన మరియు పరస్పర అంగీకారయోగ్యమైన ఏర్పాటు కోసం కృషి చేస్తూనే ద్వైపాక్షిక సంబంధంపై రాజకీయ అంశాల ప్రాధాన్యతను కూడా SRలు పునరుద్ఘాటించారు మరియు ఈ ప్రక్రియకు పునరుత్తేజం కలిగించాలని తీర్మానించుకున్నారు.

4. 2020 లో భారతదేశం మరియు చైనా మధ్య ఉన్న సరిహద్దు ప్రాంతాలలోని పశ్చిమ సెక్టార్‌లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన తరువాత జరుగుతున్న మొదట SRల సమావేశం ఇది. ఆయా ప్రాంతాలలో పహారా మరియు పశువులను మేతకు తీసుకువెళ్లేందుకు వీలు కలిపించే అక్టోబర్ 2024 నాటి తాజా ఉపసంహరణ ఒప్పందం యొక్క అమలును SRలు నిర్ధారించారు.

5. భారతదేశం మరియు చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాల సమగ్రాభివృద్ధి కోసం సరిహద్దు ప్రాంతాలలో శాంతియుత పరిస్థితులను నెలకొల్పవలసిన ప్రాధాన్యాన్ని రెండు దేశాల SRలు గుర్తించారు. సరిహద్దులో

సమస్యలు ద్వైపాక్షిక సంబంధాలు యొక్క సాధారణ పురోగతికి విఘాతం కలిగించకుండా ఉండే విధంగా శాంతియుత పరిస్థితుల స్థాపన గురించి వారు ఉద్ఘాటించారు. 2020 లో జరిగిన సంఘటనలు నేర్పిన పాఠాలను అనుసరించి సరిహద్దులో శాంతిని స్థాపించడానికి మరియు సరిహద్దులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టవలసిన వివిధ చర్యల గురించి వారు చర్చించారు. ఈ ఉద్దేశ్యం కోసం ఆయా దౌత్య మరియు మిలిటరీ వ్యవస్థలను ఉపయోగించడానికి, సమన్వయం చేయడానికి మరియు మార్గనిర్దేశం చేయడానికి వారు నిర్ణయం తీసుకున్నారు.

6. ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు ఇరుదేశాల పై ప్రభావం చూపే ప్రపంచ సమస్యల పై SRలు అభిప్రాయాలను పంచుకున్నారు. కైలాష్ మానసరోవర యాత్రను మళ్ళీ ప్రారంభించడం, సరిహద్దులను దాటి ప్రవహించే నదులు మరియు సరిహద్దు వాణిజ్యం గురించి సమాచారాన్ని పంచుకోవడం సహా సరిహద్దు ఆవల సహకారం మరియు సంప్రదింపులు కోసం వారు సానుకూలమైన సిఫారసులను అందించారు. ప్రాంతీయ మరియు ప్రపంచ శాంతి మరియు శ్రేయస్సు కోసం భారతదేశం మరియు చైనా మధ్య స్థిరమైన, విశ్వసనీయమైన మరియు సామరస్యపూర్వకమైన సంబంధాల ప్రాముఖ్యతను వారు అంగీకరించారు.

7. చైనా పీపుల్స్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ అయిన శ్రీ హాన్ ఝెంగ్ తో NSA సమావేశం నిర్వహించారు.

8. SR సమావేశం యొక్క తదుపరి దశను నిర్వహించడానికి పరస్పరం అనుకూలమైన తేదీన భారతదేశ పర్యటనకు రావలసిందిగా శ్రీ వాంగ్ యీ ని NSA ఆహ్వానించింది.

**న్యూ ఢిల్లీ**

**డిసెంబర్ 18, 2024**